రైల్లో పెళ్ళిచూపులు

"అదేమిటోయ్, ప్రభాకరం పెళ్లి చూపులకు రానంటావు. మీ చెల్లెలు నీకు నచ్చితే తనకు నచ్చినట్టే అంటుంది.. .ఎలాగ వీళ్ల దగ్గరనించి అభిప్రాయాలు రాబట్టడం." అని రమణరావుగారు మూర్తితో నసిగాడు. ఆయన కేం తెలుసు....

మూర్తి రూమ్‌కి రాగానే ప్రభాకరం "అరేయ్ మూర్తీ! మళ్లీ ఇవేళ నీకో బేరింగ్ లెటర్ వచ్చింది 20 నయాపైసలు పుచ్చుకున్నాడు పోస్ట్‌మేన్. ఈమాటు యిలా బేరింగ్ లెటర్ వస్తే నే పుచ్చుకునేది లేదు మీ చెల్లెలికి రాసెయ్యి. అయినా అంత పెద్ద ఉత్తరాలు ఏం వ్రాస్తుందిరా ?" అంటూ నవ్వుతూ ఓ పంపుడు బరువు ఉత్తరం ఇచ్చాడు మూర్తికి

"థాంక్స్ కావాలంటే 20 నయాపైసలు ఇచ్చేస్తాను అంతేకాని మా చెల్లెలుచేత మాత్రం బేరింగ్ లెటర్స్ వ్రాయకుండా చెయ్యలేను ఏమైనా అంటే స్టాంపులు తక్కువ అంటిస్తే ఉత్తరాలు జాగ్రత్తగా చేరతాయిరా అన్నయ్యా అంటుంది అందేత ఇకమీదట నాకు వచ్చిన బేరింగ్‌లెటర్స్‌కి అన్నింటికీ డబ్బు యిచ్చేస్తూవుంటాలే" అంటూ ఉత్తరాన్ని తీసుకున్నాడు మూర్తి

త్వరత్వరగా స్నానంచేసి బట్టలు మార్చుకుని ఉత్తరం చదువుతూ కూర్చున్నాడు మూర్తి

"మూర్తీ! నీకు ఆ ఉత్తరం చదివేటప్పటికి ఓగంట పట్టేటట్టుంది నే పోతున్నా బీచికి"

"అబ్బే! వచ్చేస్తారా! ఒక్క నిముషం"—అంటూ మరో పది పదిహేను నిముషాల తర్వాత బయటపడ్డాడు

మూర్తి, ప్రభాకరం యూనివర్శిటీలో చదువుకుంటున్నప్పుడు క్లాస్‌మేట్స్, రూమ్‌మేట్స్ కూడాను దీనికి తోడు చదువు పూర్తవ్వగానే ఒకే కంపెనీలో ఇద్దరూ ఎక్జిక్యూటివ్ ట్రైనీస్‌గా సెలెక్టు అవ్వటంతో మరింత దగ్గరికి వచ్చారు వాళ్లిద్దరూ

మొదటి ఆరు నెలలూ కంపెనీ మద్రాసు బ్రాంచిలో ట్రైనింగ్ అవుతున్నారు వాళ్లుంటున్న లాయిడ్స్‌రోడ్ నుంచి మెరీనా వరకూ నడిచివెళ్లి రావడం వాళ్లకు అలవాటు

మామూలుగా ఆరోజు కూడా మెరీనాలో ఓకప్పు కాఫీ తాగి బీచిలో కూర్చున్నారు, మూర్తి, ప్రభాకరం

"మా నాన్నగారు మళ్లీ ఉత్తరం వ్రాసార్రా నాకు ఉద్యోగం వచ్చిన తర్వాత అప్పుడే యిది ఐదో ఉత్తరం ఎవరో వచ్చారుట పిల్లనిస్తామని అయినా ఏమిటో మా నాన్నగారిచాదస్తం పెళ్లిచూపు లేమిటి చెప్పు అనవ్యాంగాను ఇదేమైనా వంకాయల బేరమా ? ఎక్కడో పరిచయంచేసి కాస్సేపు మాట్లాడేలా చూసి తరువాత అభిప్రాయం అడుగుతే ఎంత బావుంటుంది? పాపం ఆ అమ్మాయిలు మాత్రం ఎంత డెలికేట్‌గా ఫీల్ అవుతారు! ఎవరో పరాయివాడు ప్రత్యేకంగా రెప్పవాల్చకుండా ఆమెవైపే చూస్తుంటే ఆ అమ్మాయికి ఎలా ఉంటుంది. ఆలోచించరా మువాళ్లు" అన్నాడు ప్రభాకరం.

తయారు చేయువారు :
ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్
విజయవాడ.
Distributors for Andhra :
ఆక్రిడిటేడ్ ఏజన్సీస్
విజయవాడ - 1

రైల్లో పెళ్ళిచూపులు

జవాబుగా నవ్వేసి వూరుకున్నాడు మూర్తి. "అందుకనే వ్రాసేశాను మా నాన్నగారికి మరో సంవత్సరం వరకూ పెళ్లిమాట ఎత్తొద్దని."

"మంచిపని చేశావురా."

*　　*　　*

మూర్తి ఓమాటు వారం రోజులు సెలవు మీద రాజమండ్రి వచ్చాడు.

"మూర్తి మన నిర్మలకి సంబంధం కోసం ప్రయత్నిస్తున్నాంరా. మీ చిన్నాన్న ఏదో ఉత్తరం వ్రాశాడు. కుర్రాడు ఇంజనీరింగ్ ప్యాసయ్యాడుట. ఎక్కడో ఇంజనీరుగా పని చేస్తున్నాడుట" అన్నారు మూర్తి నాన్నగారు సీతారామయ్యగారు.

సీతారామయ్యగారు కోర్టుకి వెళ్లిపోయారు. "చూడరా అన్నయ్యా. నాన్నగారు ఎంత చెప్పినా వినకుండా ఏమిట్రా పెళ్లిచూపులా అవీను. ముక్కూ మొహం తెలీనివా డెవడో రావడం, చూసి ఏ పదివేలో అడగడం .... చూసే ముందరే ఎన్ని వేలు యిస్తారని అడిగేస్తే వదలిపోతుందిగా. వాళ్లకి అంత డబ్బే కావాలంటే .... పోనీ ఏదో పార్టీకి పిలిచి పరిచయం చేస్తే ఎంత బావుం టుంది ? పోనీ నేనేం నోట్లో నాలుక లేనిదాన్నా ? చదువురానిదాన్నా" మెల్లిగా తన బాధ చెప్పు కుంది నిర్మల అన్నయ్యతో.

"నీకు నోట్లో నాలుక లేకపోవడ మేమిటి ? నీ నోరు చూస్తే ఆ వచ్చేవాడికి నోటంపట మాట రాదు అసలు ......

"పోనీలేవే. అంత పెళ్లిచూపులు నీకు ఇష్టం లేకపోతే సినిమా హాల్లోనో, రైల్వే స్టేషన్‌లోనో పరిచయం చేస్తాలే ఆ పెళ్లికొడుకుని !"

"పో ! నువ్వు మరీనూ ...."

*　　*　　*

మూర్తి మద్రాసు తిరిగి వచ్చినప్పటినుంచీ ప్రభాకరాన్ని అంత క్రితం ఎప్పుడూ పరీక్ష చెయ్య నంతగా పరీక్ష చెయ్యడం మొదలుపెట్టాడు .... ప్రభాకరం అభిరుచులు, ఆదర్శాలూ, వాళ్ల వంశ వివరాలూ .... ఒకటేమిటి ! ప్రభాకరం ఆట్టే అంత పొడుగరి కాకపోయినా పొట్టి మాత్రం కాదు. ఆం ! తన చెల్లెలు నిర్మల మాత్రం అంత పొడుగేంకాదుగా. ప్రభాకరం ఎదుటి వాడిని ఎప్పుడూ నవ్విస్తూ, తను నవ్వుతూ ఉంటాడు. కనీసం సిగ రెట్టైనా కాల్చనంత బుద్ధిమంతుడు ....

*　　*　　*

మద్రాస్‌లో ట్రైనింగ్ పూర్తయ్యింది. మరో కొన్ని నెలల ట్రైనింగ్‌కోసం కలకత్తా పోతారు. ఆరోజు సాయంత్రం మూర్తీ, ప్రభాకరం షాపింగ్‌కి బయలుదేరారు.

హాండ్‌లూమ్ హవుస్‌లో చీరలు చూస్తున్నారు. ప్రభాకరానికి మూర్తి కంటె కొంచెం ఎక్కువే తెలుసు చీరెల విషయంలో. మూర్తి ప్రభాకరాన్ని అడిగాడు ఏ చీర కొంటే బాగుంటుందని.

"మీ చెల్లెలు ఏ రంగులో ఉంటుందో తెలియ కుండా నేను రంగు ఎలా సెలెక్టు చెయ్యనురా ?" అన్నాడు ప్రభాకరం.

"చామనఛాయ ...."

వెంటనే ఓ లేత ఆకుపచ్చ సిల్కుచీర కొనిపిం చాడు. ప్రభాకరం సలహామీద బట్టలన్నీ కొన్నాడు మూర్తి. అక్కడనుంచి కార్పరేషన్ బజారుకిపోయి ద్రాక్షలూ అవీ కొన్నారు. ఓ బుట్టెడు దవనం కొన్నాడు మూర్తి.

"అంత దవనం ఏంచేసుకుంటావురా" అని ప్రభాకరం అడుగుతే.

"నీకు తెలీదులేరా ! మా చెల్లెలికి కొంచెం స్నేహి తులు ఎక్కువేలే !"

*　　*　　*

రైలు గోదావరి స్టేషన్‌కి చేరుతోం దనగానే మూర్తి గుమ్మంలో నుంచున్నాడు నిర్మలకి కని పించేలా. ఆ పెట్టిలో ప్రభాకరం, మూర్తి ఇద్దరే ఉన్నారు. ప్లాట్‌ఫారంమీద పుస్తకాలషాపు దగ్గర తమ్ముడితో సహా నిర్మల నించుంది. చెల్లెల్ని చూడగానే చెయ్యి వూపాడు మూర్తి.

నిర్మల తమ్ముడితో సహా ఓ క్యారియర్ పుచ్చు కుని కంపార్ట్‌మెంట్ దగ్గరికి వచ్చింది.

"ఏమిటే క్యారియర్ పట్టుకొచ్చావ్ ! నాన్న గారు రాలేదా ?"

"నాన్నగారు నిన్ననే కాకినాడ వెళ్లారు. చాలా అనుకున్నారు .... కాని ఏదో అర్జంటు పనిట. వీలయితే యిక్కడ జర్నీ బ్రేక్ చెయ్యమన్నారు నిన్ను" అంటూ కంపార్టుమెంట్‌లోకి ఎక్కింది.

"మా చెల్లెలు నిర్మలరా ! బియ్యేస్సి ప్యాస యింది. చూశావా ఎప్పుడూ పోస్ట్‌మేన్ మన దగ్గర ఎక్సెస్ వసూలుచేస్తూ వుండేవాడు. దీని ఉత్తరాలేరా. వాడు మా తమ్ముడు క్రిష్ణ. ప్రీ యూనివర్శిటీ చదువుతున్నాడు" అని ప్రభాకరంతో అని;

"వీడు నా స్నేహితుడే. ప్రభాకరం. నాకు యూనివర్శిటీలో క్లాస్‌మేట్—రూమ్ మేట్. ఇప్పుడు నాతోపాటే మా కంపెనీలోనే ట్రైనింగ్ అవుతున్నాడు .... నువ్వు వ్రాసిన ఉత్తరాల్లో సగానికి పైగా ఎక్సెస్ వీడే యిచ్చేవాడు ...." అని నిర్మలకి ప్రభాకరానికి పరిచయం చేశాడు.

"నమస్కారమండీ" అని ప్రభాకరంతో అనేసి "అయితే ఆ ఉత్తరాలకి ఎక్సెస్ నువ్వు ఇవ్వటం లేదా ?"

"లేదే. వాడికి నేను ఇస్తానా—ఇస్తే వాడు పుచ్చుకుంటాడా ? నీ ధర్మమా అని ఓ పది రూపా యల దాకా దండుగ అయ్యుంటుంది."

"అరే ...."

"పరవాలేదులెండి. అయినా స్టాంప్‌లు తక్కువ అంటిస్తేనే నయం. ఉత్తరాలు చాలా జాగ్రత్తగా జేరతాయి" అనేశాడు ప్రభాకరం నవ్వుతూ.

నిర్మలకి ప్రభాకరం అలా ఎందుకు అన్నాడో అర్థం కాకపోయినా "అవునండీ" అంటూ నవ్వే సింది.

"కూర్చోండి ఎంతసేపు నించుంటారు ?" నిర్మలా తమ్ముడూ కూడా కూర్చున్నారు. రైలు

బయలుదేరింది. మూర్తి పెట్టె తెరిచి చీరలు బయటికి తీసి చెల్లెలికి ఇచ్చాడు. నిర్మల వాటిని తీసుకుని పరీక్షగా చూసి "చాలా బావున్నాయిరా! చాలా థాంక్స్ .... నీ సెలక్షన్ ఈమాటు ఇంత బాగుందేమిటి? .... షాపింగ్‌కి వచ్చిన వాళ్లని ఎవర్నయినా అడిగావేమిటి?" అంది నవ్వుతూ.

"లేదే 'షాప్' కి వచ్చినవాళ్లెవర్నీ అడుగలేదు. వెళ్లేటప్పుడే నా కూడానే తీసుకెళ్లాను"

"ఎవర్నిరోయ్! ఏమిటి సంగతి .... నాన్నగారితో చెప్పమంటావా?"

"అబ్బే ఎవరు కాదే బాబూ. నువ్వు ఎవరనుకుంటున్నావో ఏమో!? నాతో షాపింగ్‌కి ప్రభాకరాన్ని తీసుకెళ్ళాను. నువ్వు చెప్పిన థాంక్స్ వాడికి పోతుంది. సెలక్షన్ వాడిదే."

నిర్మల ఒక్కమాటు కొంచెం సిగ్గుపడింది. వెంటనే "థాంక్సండీ .... మా అన్నయ్య ఓమాటు బెనారస్ పోయి ఓ సిల్కుచీర పట్టుకొచ్చాడు నాకోసం. కాషాయరంగు. ఇదేమిట్రా అంటే 'నీ మొహం నీకు అది చాలా బావుంటుంది' అంటాడు. పాపం ఏదో అన్నయ్య ఆపేక్షగా తెచ్చిచ్చాడు కదా అని కట్టుకుంటున్నాను .... "

రైలు రాజమండ్రి స్టేషన్ జేరింది.

"అన్నయ్యా చేతులు కడుక్కునిరారా భోజనం చేద్దువుగాని .... "

"అరేయ్ ప్రభాకరం నువ్వు చేతులు కడుక్కోరా. మనిద్దరం కలిసి భోజనం చేద్దాం."

"ఫరవాలేదులేరా! నేను సామర్లకోట స్టేషనులో తింటారే!"

"క్యారియర్‌లో అన్నం సరిపోదేమో అని మొహమాటపడుతున్నావేమిటి .... మా అమ్మ ఒకరికి క్యారియర్ సద్దిందంటే ఇద్దరు తినగా ఇంకా మిగిలిపోతుంది."

"క్యారియర్‌లో అన్నం యిద్దరికీ సరిపోతుంది. కాని క్యారియర్ సద్దింది అమ్మ కాదు. నేనే. అమ్మకి కొంచెం నీరసంగా ఉంది. అమ్మ అందుకనే స్టేషన్‌కి కూడా రాలేదు. క్యారియర్ నేనే సర్దాను."

"అయితే మనిద్దరికీ, సగం భోజనమే .... " అనేసి మూర్తి, ప్రభాకరంతో సహా చేతులు కడుక్కొని వచ్చాడు. ఇద్దరూ భోజనం చేస్తున్నారు. బయట చక్రకేళీ పళ్ళు అమ్ముతుంటే వాడిని పిలిచి ఓ డజను పుచ్చుకుని వా డడిగిన రూపాయి పావలా ఇచ్చేశాడు.

వెంటనే "అంతా డబ్బు దండుగ పనులు. బజార్లో డజను పన్నెండణాలు. నిన్ననే కృష్ణ పట్టుకొచ్చాడు. మాకు వ్రాసిఉంటే మేం కూడా పట్టుకొచ్చేవాళ్లం .... " అంది నిర్మల.

"మీరు చాలా బిజినెస్‌మైండెడ్. అసలు కామర్స్ చదివి వుండవలసింది."

నవ్వేసింది ప్రభాకరం కామెంట్ విని నిర్మల. మూర్తికి ఏమనాలో తెలీక "అర్థం లేకపోతే సరి. అరటిపళ్ళు బజార్లో నించి పట్టావాలేమిటే .... దానిమాట కేమిటి కాని .... మీ ఆకాశవాణి ఏమంటోందే ... "

"అదేం పేరురా?" అర్థంకాక అడిగాడు ప్రభాకరం.

"నిజంపేరు కాదులేరా. ఓమా చెల్లెలికి స్నేహితురాలు ఉందిలే. ఆ అమ్మాయికి ఇవేళ సాయంత్రం ఓ వార్త చెబితే రేప్పొద్దున్నకి ఆకాశవాణికంటే బాగా ప్రసారం చేస్తుందిలే అందుచేత మా నిర్మల ఆ అమ్మాయిని ఆకాశవాణి అని రిఫర్ చేస్తుందిలే. కాని ఆ అమ్మాయికి మాత్రం తెలీదు ఈ విషయం .... "

"ఆ అమ్మాయికి పెళ్లి సెటిల్ అయ్యిందిరా... అన్ని కబుర్లు చెప్పేదా? బుద్ధిగా కూర్చుంది పెళ్లిచూపుల రోజున."

"నువ్వూ కబుర్లు చెబుతావుగా. ఏం చేస్తావో చూద్దాంగా."

"అంతేలే చదువుకున్నావు! ఎందుకు. ఆ పూర్వాచారాలు పట్టుకుని వెళ్లాడు. ఎవరొస్తుందో కాని ఆవిడ నిన్ను చూడటానికి వచ్చేటంత దయితే కాని నీకు తెలీదు" అనేసింది నిర్మల.

"బాగా చెప్పేరండీ .... నేనూ అలాగే అంటూ ఉంటాను మూర్తిని" ప్రభాకరం అన్న ఈమాట

> ఒక కవిగారు తన ప్రియురాలితో, తన్ను వెంటనే వివాహం చేసుకొనకపోతే బ్రతకలేనని వాపోయాడు. ఆవిడ జాగ్రత్తగానే ఆలోచించి అది అసంభవమని చెప్పడానికి చింతిస్తున్నానని చెప్పేసింది. పాపం, కవిగారు మరణించారు. ఏభై సంవత్సరాల తర్వాత.

వినగానే మూర్తి ఇంక వూరుకుంటే వాళ్లిద్దరూ కలిసి తనకు తాటాకులు కడతారేమో అన్పించింది.

"టైం అవుతోందే! ముందర పళ్ల బుట్టలు కిందకి దింపుదాం" అని తొందర చేశాడు మూర్తి.

నిర్మలా, కృష్ణా ప్లాట్‌ఫారంమీద నుంచున్నారు.

"ఇదేమిటిరా! బుట్టెడు దవనం, మరువం పట్టుకొచ్చావ్. ఏం చేసుకుంటాం."

"ఏం ఫరవాలేదులే. మీ స్నేహితులకి కూడా కొంచెం ఇయ్యి. వాళ్లకి ఇవ్వడం దండుగ అని అంతా నువ్వే పెట్టుకుంటే మేకలు వెంట పడతాయి."

ఇంతలో గార్డు విజిల్ ఇవ్వడంతో ఆ కెనేడియన్ ఇంజన్ చెవులు మారుమోగేలా కూస్తూ బయలుదేరింది. ఆ కెనేడియన్ ఇంజన్ కూతలో "వెడతాంరా అన్నయ్యా! వెడతామండీ" అన్న నిర్మల మాటలు సన్నగా కలిసిపోయాయి.

ప్లాటుఫారంమీద నించుని రైలు తలుపు దగ్గర నుంచున్న అన్నయ్య కన్పిస్తున్నంతసేపు అటు వైపే చూస్తూ వెనుదిరిగింది నిర్మల.

కంపార్టుమెంట్‌లో కూర్చున్నారు ప్రభాకరం, మూర్తి రైలు రాజమండ్రి స్టేషన్ ప్లాట్‌ఫారం దాటగానే.

"మీ చెల్లెలు బాగా చెబుతుందిరా ఖబుర్లు..."

"అది అంతేరా! నేను ఆ వూళ్లో ఉన్నన్ని రోజులు బయటికికూడా పోనివ్వదురా."

* * *

రైలు సామర్లకోట స్టేషన్‌లో ఆగింది. తండ్రి రమణారావుగారిని చూసి ప్రభాకరం క్రిందకు దిగాడు.

ఆయన కూడా ప్రభాకరంతోపాటు కంపార్టుమెంటులోకి వచ్చారు. మూర్తిని పరిచయం చేశాడు. తన ప్రాణస్నేహితుడిగా ప్రభాకరం తండ్రికి.

"అహం! అలాగా. నీకు తెలీదు కాని నాయనా మీ తాతగారి పేరు తెలీనివాడుండడు ఈ పరిసర ప్రాంతాల్లో బహుశా! ఆయన పోయేటప్పటికి నువ్వు చాలా చిన్నవాడివి అయ్యుంటావు...." అంటూ పలకరించారు మూర్తిని.

"కనీసం రెండు రోజులపాటు కాకినాడలో దిగడానికి వీలుగా పెట్టుకోవలసింది ప్రయాణం."

"ట్రైనింగ్ పీరియడ్" లో సెలవు దొరకడం కష్టం అనీ, అయినా మరో రెండు నెలల్లో వో పది రోజులు సెలవు దొరుకుతుందని చెప్పాడు ప్రభాకరం.

* * *

కలకత్తా జేరిన కొద్ది రోజులకి మూర్తి చెల్లెలికి ఉత్తరం వ్రాశాడు. ప్రభాకరాన్ని గురించి వ్రాస్తూ ప్రభాకరానికి వో అమ్మాయిని చూస్తే ఆ అమ్మాయే ప్రభాకరాన్ని చేసుకోనందని వ్రాశాడు.

జవాబులో నిర్మల ఆ విషయం తను నమ్మలేనని ఒకవేళ ఆ విషయమే కనుక నిజం అయితే ఆ అమ్మాయి ఉత్త ఫూల్ అయ్యుఉండాలి అని వ్రాసింది.

మూర్తికి ఆశించిన జవాబు వచ్చింది చెల్లెలు నిర్మల దగ్గరనుంచి.

తర్వాత కొద్ది రోజులకి ప్రభాకరానికి తండ్రి దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం వచ్చిన రోజు ప్రభాకరం మూర్తికి ఆ ఉత్తరం చూపించి,

"మా నాన్నగారు ఉత్తరం వ్రాశారురా. పైగా నేను రాజమండ్రి వెళ్లి చూడాలిట. అయినా నిర్మల నాకు తెలియంది కనుకనా—అయినా మీ చెల్లెలు అభిప్రాయం నువ్వు కనుక్కుంటే మంచిదేమో! .... ఏమయినా మా నాన్నగారికి ఇవేళ వ్రాస్తున్నా. మీరు చూస్తే నేను చూసినట్టే నని .... "

మూర్తి నవ్వు నవ్వేసి వూరుకున్నాడు. "భాయి .... ఇది మన ప్రపోసల్. ఎదురుండదు తెలుసా."

* * *

"చూడండి! మీతో సంబంధానికి నా కేం అభ్యంతరంలేదు. మీ మూర్తితోపాటే మా అబ్బాయి పది రోజుల సెలవుమీద ఇక్కడకు వచ్చాడు. వస్తే తీసుకువెళ్లండి .... "

"పెళ్లిచూపులంటే నాకు అట్టే యిష్టం లేదండీ. కావాలంటే మా నాన్నగారు, అమ్మ వస్తారు తీసుకెళ్లండి. వాళ్లకు నచ్చుతే నాకు

(50-వ పేజీ చూడుడు)

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-18) Jullundur City.

అతి త్వరలో

కుదుళ్లను బలపరచుటయే గాక, మనోహరమైన నిడుపాటి నల్లని శిరోజములను పెంపొందించును. దీనిలో చేర్చిన ఔషధి సంపత్తివల్ల కేశములు ఊడిపోకుండగను, చుండ్రు లేకుండగను, నెరత కుండగను రీటా కాపాడగలదు.

రీటాను కొబ్బరినూనెలోగాని, మంచినూనెలోగాని కలిపి నిత్యం వాడండి. తప్పకుండా మీ కేశములు నల్లబడతాయి. దీనిని మీరు వాడి, మీ స్నేహితులకు కూడ సిఫార్సు చేయండి.

రీటా

అందమైన కేశ సంపదకు

రీటా కంపెనీ,
మద్రాసు-1

రైల్లో పెళ్ళిచూపులు

(35-పేజీ తరువాయి)

నచ్చినట్టే" అనిమొండిగాజవాబిచ్చాడు ప్రభాకరం.

'అలాగంటే ఎలాగా! చేసుకునేవాళ్ళు మీరు. మీరు ఒకరినొకరు చూసుకుంటే కాని ఎలాగా?"

"ఒకవేళ మీ అమ్మాయికి నన్ను పరీక్ష చెయ్యాలని ఉంటే చెప్పమనండి"

మొత్తానికి ప్రభాకరం మాత్రం పెళ్లి చూపులకి వెళ్లనేలేదు.

* * *

నిర్మలతో ప్రభాకరం తల్లి చాలాసేపు మాట్లాడి "చూడమ్మా! మా ప్రభాకరానికి పెళ్లిచూపులంటే కోపం. కూడా తమ్ముంటే మీరు చూసిరండి. మీకు నచ్చుతే అప్పుడు చూడొచ్చు ... అన్నాడు"

నిర్మల ఏమీ జవాబు చెప్పలేకపోయింది.

లోపలికి పోయిన తర్వాత తల్లితో మాట్లాడుతూ "అన్నయ్యకు నచ్చుతే నాకు నచ్చినట్లేనే" అనేసింది.

"అదేమిటే .... వాడికి నచ్చుట మేమిటి. అబ్బాయిని చూడకుండా ఎలా చేసుకుంటావే."

"అంతేనమ్మ .... " అంటూ వెళ్లిపోయింది నిర్మల అక్కడనుంచి.

సీతారామయ్యగారికి ఇదేం అర్థంకాలేదు.

ఆఫీసు రూమ్‌లో రమణారావుగారూ, సీతారామయ్యగారూ ఏదో మాట్లాడుకుంటున్నారు.

ఇంతలో మూర్తి ఆ గదిలోకి వెళ్లి "ఇంక మీదే ఆలశ్యమండి" అన్నాడు.

"అదేమిటోయ్—ప్రభాకరం పెళ్లిచూపులకి రానంటాడు. మీ చెల్లెలు వీకు నచ్చుతే తనకు నచ్చినట్టే అంటుంది .... ఎలాగ వీళ్ళ దగ్గరనించి అభిప్రాయాలు రాబట్టడం."

"అభిప్రాయాలకేం ఉందండి. వాళ్లిద్దరూ ఒకర్నొకరు ఇదివరకే చూసుకున్నారు .... వాళ్ల అభిప్రాయా లంటారూ! వాళ్లని ఇద్దర్నీ పూర్తిగా అర్థం చేసుకునే నేనే మీ దగ్గరకు మా నాన్న గారిని పంపించాను .... " అన్నాడు మూర్తి.

"అదేమిట్రా? వాళ్లిద్దరూ ఒకర్నొకరు ఎప్పుడు చూసుకున్నారు? నాకు చెప్పనేలేదే...."

"నేను కలకత్తా వెడుతున్నప్పుడు నిర్మల స్టేషన్‌కి వచ్చిందండీ. ఆరోజు నేనూ, ప్రభాకరం ఒకటే కుపేలో ప్రయాణం చేశాం. ఒకర్నొకరికి పరిచయం చేశాను కూడాను. నేను అసలు అందుకనే నిర్మలని ఆరోజు స్టేషన్‌కి రమ్మని వ్రాసింది.'

సీతారామయ్యగారూ, రమణారావుగారు కూడా వెర్రి మొహాలు వేశారు.

"అయితే రైలు కంపార్టుమెంటులోనే పెళ్లి చూపు లయిపోయాయన్నమాట" అన్నారు చివరకు సీతారామయ్యగారు.

పక్క గదిలో వంటరిగా కూర్చున్న నిర్మల ఆ మాటలు విని అన్నయ్య తనకు తగిన వరుణ్ణి అంత సులభంగా తీసుకువచ్చినందుకు ఎలాగైతేనేం తనకి పెళ్లిచూపులబాధ తప్పిపోయిందిఅనుకుంది ★